పత్రిక ప్రకటన

గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ రిజ్వాన్ బాషా షేక్ గారు మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జె. సంధ్య కిరణ్మయి గారు తెలియజేయునది ఏమనగా, వివిధ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు తేదీ 24.10.2026 నాడు అర్హత పరీక్ష నిర్వహించబడును. పోస్టుల వారీగా పరీక్షల సమయాలు క్రింది విధంగా ఉంటాయి.

అర్హత పరీక్షల షెడ్యూల్ – 24.10.2026

1. **ఉదయం 10:00 నుండి 10:30 గంటల వరకు:** ల్యాబ్ టెక్నీషియన్ (SNCU & NTEP)
2. **మధ్యాహ్నం 1:00 నుండి 1:30 గంటల వరకు:** మల్టీ పర్పస్ వర్కర్ (MPW)
3. **మధ్యాహ్నం 2:30 నుండి 3:00 గంటల వరకు:** స్టాఫ్ నర్స్
4. **సాయంత్రం 4:00 నుండి 4:30 గంటల వరకు:** ఏఎన్ఎం (ANM)

అదేవిధంగా, **MLHP/CHO/MO** పల్లె దవాఖాన పోస్టులకు దరఖాస్తు చేసుకున్న MBBS/BAMS అభ్యర్థులకు తేదీ **27.10.2026** నాడు **10:30 AM**కు వాక్-ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించబడును.

ఈ ఇంటర్వ్యూ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి కార్యాలయం, F-30, మొదటి అంతస్తు, ఐడీఓసీ (IDOC), గద్వాల, జోగులాంబ గద్వాల జిల్లాలో నిర్వహించబడును.

ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న అభ్యర్థులు సంబంధిత శాఖాధిపతి (HOD) నుండి పొందిన నిరభ్యంతర పత్రం (No Objection Certificate – NOC) సమర్పించవలెను.

అభ్యర్థులు పూర్తి వివరాలు, పరీక్షలు మరియు ఇంటర్వ్యూకు సంబంధించిన తాజా సూచనల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించగలరు.

MLHP/CHO/MO (పల్లె దవాఖాన), ఫిజీషియన్, ఫిజియోథెరపిస్ట్, ప్రసూతి మరియు స్త్రీల వ్యాధుల నిపుణులు (OBG స్పెషలిస్ట్), పీజీ అర్హత కలిగిన ఆయుష్ వైద్యులు, డైటీషియన్, సైకోసోషల్ కౌన్సిలర్, యోగా ప్రొఫెషనల్ మరియు సీనియర్ ట్యూబర్‌క్యులోసిస్ లాబొరేటరీ సూపర్‌వైజర్ (STLS) పోస్టులకు సంబంధించిన మెరిట్ జాబితాలను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడమైనది.
సంబంధిత పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తు వివరాలను మరియు మెరిట్ జాబితాలోని తమ వివరాలను అధికారిక వెబ్‌సైట్ను సందర్శించి పరిశీలించి, ధృవీకరించుకోవలసిందిగా తెలియజేయడమైనది.

అధికారిక వెబ్‌సైట్: https://gadwal.telangana.gov.in

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి,
జోగులాంబ గద్వాల జిల్లా.

Copy to DPRO, Jogulamba Gadwal District

Scanned with OKEN Scanner